# రచయితగా నా అనుభవాలు!

—టి. సుబ్రహ్మణ్యం

పాఠకురాలినుండి వుత్తరంవచ్చింది–

ప్రియమైన కవిగారికి (పేరు తెలియదు) వ్రాయుకొర్దు ఏమనగా క్షేమం' మీరు వ్రాసిన 'నేను దొంగనుకాను! కథానిక చుక్కానికి హైలేట్ జీవితంలో జరిగేవన్నీ కొంతకాలానికి, కథలుగా మారిపోతాయంటారు! అది నిజమేనీ నాకీనాడు తెలిసింది. మీకథ నా జీవిత పుటను తిరగవేసింది మీకథలంటే నాకు చాలాయిష్టం. మీరు వ్రాసిన కథలన్నీ చదవాలన్న ఆతురతవుంది, మిమ్ములను కలుసుకొని అభినందనలు తెలియచేయాలని ఆశ నాకుంది కానీ నేను ఆడదాన్ని ...............'

ఇట్లు

మీ ప్రియ

పాఠకురాలు

అన్న అభినందలలేఖను చదివిన వ్యక్తిని మరి, మరికసిగా తిట్టుకున్నాను ఇంతే ఆ లేఖలోవున్న విషయాలు మీకులేఖ అందలేదా? అని మాత్రం యీమధ్యనే తెలిసింది. అది నిజమైన తెలిసిపోయింది.

ఎవరు తీసుకున్నారో పై లేఖను కానీ, యింతవరకు నాకుచేర లేదు. నేను రచయిత నని సాటిమనిషి మనస్ఫూర్తిగా ఆనందంతో (పేరు తెలియని...) పాఠకురాలు నాకు వ్రాసినలేఖను మరవాలన్నా మరవుకాదాయె! సంఘంలో మనిషి, ఎదుటివ్యక్తిని పరిపూర్ణంగా గౌరవించాలి; ఆ వ్యక్తి అరూపవరుడైనప్పటికి అతనిలోని సాహిత్య శిల్పానికైనా, అభినందనలు తెలియజేయాలి. అభివృద్ధిలోనికి వచ్చేవారికి, మరింత ప్రోత్సాహం అందచేయాలి. అలాకాకుండ, వాడా పనికిరాడు? అని మనస్సులోనేకుళ్ళును పెంచుకుంటూ, వాని కీర్తిసిధికి కళ్ళులేకుండ పోవాలి. పోలేరమ్మా! అలా నేను తలచినట్లు జరిగినచో; నీకునాలుగుకొబ్బరికాయలు నైవేద్యం చేస్తాను. అని మొక్కుబడి చేసుకునే నీచులూ వుండకుండ పోరనడంలో సందేహంలేదు. అయితే మనిషి ఏదికోరితాడో అలాగ జరగదు. జరిగేది తెలియదు. తెలిసింది జరగదు. దేవుడు లేడు దెయ్యంలేదు. అని ఎన్నో సంవత్సరాలు విర్రవీగే, నీచుడైనా చివరకు దేవునిమహిమ తెలుసుకుని, చివరిక్షణంతోనైనా దేవుడున్నాడని తలుస్తాడు ఊరుపేరు తెలియని పాఠకురాలి లేఖను మరచిపోలేకవున్నాను.

జీవితంలో రచయితగా మొట్టమొదటిసారిగ, త్రికరణశుద్ధిగా వ్రాసిన పాఠకులలేఖలన్నీ చదివి ఆనందమనెడి ఆకాశిరణాన్ని మనస్ఫూర అనుభవించాలనుకున్నాను. పాఠకులకు నాపైవున్న అభిమానాన్ని మరింత బలపరుస్తానని, మంచిరచనలుచేసి పేరు తెచ్చుకుంటానని ఎప్పుడూ పాఠకులనిమర్శలే, నాకు శ్రీరామరక్ష! అని తెలుపదానునుకున్నాను. కానీ ఆ లేఖ నాకు మాత్రం అందకుండ ఆ వేదన తెచ్చిపెట్టిపోయింది

రచయితగాను అనుభవాలలో! ఈ ఆవేదన మరచిపోలేనిది. రచయిత అంటే? సాహిత్యజగత్తును మరచిపోలేనంతటివాడు, సాహితీబాంధవ్యానికి, పూర్వజన్మ సుహృతంవుండాలి! ఇంక నేనేదిరాసినా ఏదో పేపరు అచ్చువేస్తోందని, అనుకున్నా అది అతని పతనానికి నాంది. అతను రచయితగా ఎదుగుడూనేవుండాల, ఎప్పుడు విద్యార్థిలాగా సాహిత్యం ఇంకా నేర్చుకోవాలి. రచయిత వాస్తవంతోజరిగేబాధ సుఖాల్ని కాలంకడుపునింపి, తర్వాతకలాన్నుండే జగత్తుమీద చందింపజేయాలి వాన జల్లులాగా సహజంగా ప్రజలకు వుపయోగకారిగా వుండాలి అది ఏలాంటి కథ అయినా! కథలన్నీ గతంనుండిపుడుతాయి. కల్పితాలుచేసి వెలువడినటువంటి రచనలు ప్రజలకు ఉపయోగకారి వుండదు. ప్రజల శ్రేయస్సుకు ఉపయోగపడేవి ఎక్కువగా కథలు జీవితానికి ఎంతదగ్గరగావుంటే అంత మంచిది. వాస్తవాన్ని పూర్తిగా కథలుగా తయారుచేస్తానుకో! అవి వొక్కొక్కసారు ముందుమీద ఎదురుతిరిగి ముప్పుతెస్తాయి. దానివల్ల ఎన్నో అనర్థాలు కలుగుతాయి. కథ వ్రాయాలంటే ప్రత్యేక ఆకర్షణరచయితకు కలగాలి. ఆకర్షణ్ని రచయితదృష్టిలోవుంచుకుని; గడ్డువాస్తవానికి దగ్గరగాను కొన్ని మలుపులుచేసి కథవ్రాయాలి.

[ తరువాయి 15వ పుటలో ]

8-6-72

కథ పేరు....................

నిర్ణయించిన వారి పేరు.........

చిరునామా....................

(౮వ పుట నుండి)

ముఖ్యంగా కథకి కాళ్ళుండాలి కాళ్ళు లేని కథ నడవదు. నడువని కథ, కథ కాదు! కథ కానిది కథ కాదు కథ కానప్పుడూ రచయితగా రాణించలేవు.

నేను ఆరో క్లాసు చదివేటప్పుడు చిన్న చిన్న పద్యాలు, కథలు వ్రాయటం జరుగుతుండి. వ్రాసినవాటిని నేనే చదువుకొని సంతోషపడేవాణ్ని! ఎప్పుడైనా వీలు పడినప్పుడు తెలుగు టీచరు గారికి చదివి వినిపించేవాణ్ని.

'బాగుంది' అని మాత్రం చెప్పేవాడు. ఇంకా కాస్త శ్రద్ధగానే వ్రాస్తుండేవాణ్ని! నాకృషి కొంతకాలానికి ఫలించింది.

నేను సాధారణంగా ఎక్కడ నిలబడిన, చుట్టుప్రక్కలున్న వాతావరణాన్ని, పేద ప్రజల జీవితపు ఆరాటాన్ని, యితివృత్తంచేసి కథలుగా వ్రాస్తాను కథగా మలచటానికి కనీసం నెల, రెండు నెలలైనా పట్టవచ్చు. కథ వ్రాస్తున్నప్పుడు కథను మధ్యలో ఆపి, తిరిగి చదువుకోవడం, తిరిగి వ్రాయటానికి ప్రయత్నించినపుడు కథలో కొత్త మలుపుచేయటానికి, రచయితకి సులభంగా వుంటుంది కథలన్నీ వాస్తవానికి దగ్గరగావుండాలి. అంటే జరిగినది జరిగినట్టు కథగా అల్లితే, అందులో ప్రజలకేమి కొత్తదనం కనపడదని నా నమ్మకం. ఆ కథకు కాస్త కల్పితంచేసినప్పుడు, ప్రజలు దాన్ని మరచిపోలేనంతగా వారిమనస్సులో నిలిచిపోతుంది. గొప్ప రచయితల కథలు చదివి కథ వ్రాయడానికంటే, కళ్ళాగ చూస్తున్న దృశ్యాల్ని కథగా మలచడం చాలా తేలిక అని నా వుద్దేశం.

మనుషులంతా మట్టిలో కలిసిపోతారు ఎవ్వరికైనా ఎంతటికీర్తి ప్రతిష్ఠలు కలిగినా కొన్నాళ్ళకి మనిషి కాలగర్భంలో కలిసిపోతాడు. మనం కలిసిపోయినా మనచేత సృష్టించబడిన కొన్ని గ్రంథాలు నిలచియున్నంతవరకు మనం అమరులమే అవుతాము నేను యిప్పటివరకు రెండు వందల కథలు పైగా వ్రాసియున్నాను రెండు నవలలు వ్రాసాను ఎక్కువగా రచనలు ప్రగతిలో, చుక్కానిలో, కల్కివాణిలో 'బాలికేక' పత్రికలో, 'జగతి' మాస పత్రికలో, మొదలగువాటిలో ప్రచురించబడ్డాయి ఎక్కువగా శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, శరత్ బాబు గోపీచంద్ బుచ్చిబాబు, శ్రీమతి ఆనందరామం, మధురాంతకం రాజారాం! వీరిరచనంటే నా కిష్టం.

వివిధ పేపర్లలో పడే ఎన్నో వైజ్ఞానిక విషయాలు, సాహితీ విషయాలు గొప్ప వ్యక్తుల జీవిత పరిచయాలు, ఇలాంటివన్నీ కత్తిరించి నేను బైండ్ చేయించి దాచుకుంటాను రచయిత సమాజాన్ని తీర్చిదిద్దగల్గిన వ్యక్తి అందుకే ఆతను ఋషివంటివాడు, అవాలని ప్రాచీనులన్నారు.

పాఠకులకు చిన్న మనవి. నా రచనలపై విమర్శపు లేఖలు వ్రాయగలవారు యీ క్రింది అడ్రసుకు వ్రాయ గోరుతాను. టి సుబ్రమణ్యం

ఇంటి నెంబరు 7 1-302 48

బలగమ్ పేట, బేగమ్ పేట పోస్టు,

హైదరాబాదు-16.

# యువ యుగము

—పుట్టా మురళీరావు

రాగదవె, రాగదవె
నవ్య రాగోదయము
భవ్య భాగోదయము
చిరకాల వాంఛితము
కొఱలేని యువ యుగము.
ఉండ వెక్కువ తక్కువలు
మందు కరవులు లేవు
రండుకొని యుండు మా యువ యుగమునందు
అనకాశమే లేదు వ్యర్థ వాదులకు
నిలువరింపగలేవు భాషా భేషజములు
కలత పెంచగలేవు ప్రాంతీయ తత్త్వములు
నిండుకొని యుండు మా యువయుగమునందు
ఋణములును, రణములును
ఆకలి మరణములు సున్నయట
దేశ ప్రగతికి ముందు
మా యువ యుగమునందు
రాగదవె రాగదవె
నవ్యరాగోదయము
భవ్య భాగోదయము
చిరకాల వాంఛితము
కొఱలేని యువ యుగము.

అందమైన అచ్చుపనులకు ఆర్డర్లు ఇచ్చినయెడల సకాలములో ప్రింట్ చేసి ఇవ్వబడును
ఉదయా ప్రింటర్స్
ఫోన్: 48173
సుల్తాన్ బజార్, హైద్రాబాదు